జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం

జర్నలిస్టు ఫొటోగ్రాఫర్ కృష్ణ టీవీ5 అనిల్ పై దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి - పీడీఎస్యు

జిల్లా అధ్యక్షులు ఎస్.యండి.రఫీ డిమాండ్.

నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- అనంతపురం జిల్లా రాప్తాడు మండలం సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ పై రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు దాడి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ,ఒక్కసారిగా వందల మంది వైసీపీ అల్లరి మూకలు కృష్ణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల సమక్షంలో ఇంత జరిగిన ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం గమనార్హం. తీవ్రంగా గాయపడిన కృష్ణను అనంతపురం పావని ఆసుపత్రికి తరలింపు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్.యండి.రఫీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగు సంవత్సరాలు కాలంలో జర్నలిస్టులపై అనేక రూపాల్లో దాడులు చేస్తూ వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ హక్కును పత్రికా స్వేచ్ఛను కుంగలో తొక్కేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వం చేస్తున్న తప్పుల్ని ఎత్తి చూపిన,చేస్తున్న తప్పులు గురించి మాట్లాడిన,స్వేచ్ఛగా వార్త రాసిన వారిపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేయడం వైసిపి నాయకులకు ఆనవాయితీగా మారింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న కవులు మేధావులు విద్యావేత్తలు పత్రిక విలేకరులు వివిధ రాజకీయ నాయకులు స్పందించి వాక్ స్వతంత్రం కోసం పోరాటం చేయాలని సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది,లేనిపక్షంలో రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణం... ఎపియుడబ్ల్యుజె.

నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణమని ఎపియుడబ్ల్యుజె నాయకులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఎపియుడబ్ల్యుజె నాయకులు శ్రీనివాస్ సెంటర్ యందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుందర్ లాల్,జిల్లా అధ్యక్షులు సూర్య మధు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు,కార్యదర్శి ఉస్మాన్ భాష,సీనియర్ పాత్రికేయులు జనార్దన్ రెడ్డి,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ సిద్ధం సభలో కవరేజ్ కు వెళ్లిన ఏబియన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్) కృష్ణపై కొంతమంది వైసీపీ కార్యకర్తలు అమానుషంగా దాడి చేయడం దారుణమని,ఈ దాడి పత్రికా స్వేచ్ఛను కాల రాస్తుందని,చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విలేకరిపై అమానుషంగా దాడి చేయడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకి ఒక వారధి వలె ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసే విలేకరులపై ఇలాంటి దాడులు చాలా దారుణమని,రాను రాను రాష్ట్రంలో విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల జర్నలిస్టులపై (ఎలక్ట్రానిక్,పత్రికా మీడియా మిత్రులపై) దౌర్జన్యాలు,దాడులు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాటిని సమర్థిస్తుందని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఒక మీడియా అధిపతి అని,2019 ఎన్నికలలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మిత్రులు ఎంతో కష్టపడే కదా వైసీపీ పార్టీని గెలిపించారని,ఆ విషయం వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల నాయకులకు,కార్యకర్తలకు పెద్ద పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా యాజమాన్యాలపై ఏమైనా ఇబ్బందులు,అభ్యంతరాలుంటే ఆయా యాజమాన్యాలపై వారి ప్రతాపం చూపించుకోవాలి కానీ విలేఖరులపై దాడులు చేయడం దారుణమన్నారు. ఎవరి మీదనో ఉన్న కోపాన్ని,ద్వేషాన్ని రేక్కడితే కానీ డొక్కాడని వారిపై పొట్టకూటి కోసం,కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత జీతం తీసుకుని మీడియా తరపున సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విలేకరులపై దాడి చేయడం చాలా అమానుషమని,కావున విలేకరులపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు అధికారులు విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్ మురళి,అనుములశ్రీనివాసులు,సాయి,ప్రదీప్,రాజశేఖర్, పరదేశి సుబ్బయ్య తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడపగడపకు వివరిస్తున్న బిజెపి నాయకులు

- బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండలం గడ్డపోతారం కాజిపల్లి గ్రామపంచాయతీలో బీజేపీ జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటికెళ్లి వివరించడం జరిగింది అదేవిధంగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది బిజెపి కి ఓటు వేయాలని నరేంద్ర మోడీ నాయకత్వం బలపరచాలని మెదక్ ఎంపీ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు కి మీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ కన్వీనర్ నర్సింగ్ రావు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రతాపరెడ్డి ఉపాధ్యక్షులు సతీష్ రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శులు రాజు వెంకటేష్ .శంకర్ సీతారాజు యాదవ్ మహేష్ బండి వెంకటేష్ నవీన్ పద్మారావు అగ్రహారం వెంకటేష్ కొండరాజు పలనాటి శ్రీను లడ్డు శ్రీశైలం నవీన్ పీరేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ అందిద్దాం - మంత్రి కొండ సురేఖ కార్యకర్తలకు దిశ నిర్దేశం

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను అధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి మెదక్ పార్లమెంట్ ఇంచార్జీ కొండా సురేఖ పిలుపు నిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం చిట్కుల్ లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను బలపరుస్తూ కాంగ్రెస్ శ్రేణులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ... మెదక్ పార్లమెంటు స్థానం ప్రత్యేకమైనదని, ఈ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్ నియోజకవర్గ ఉందని అలాగే, ట్రబుల్ షూటర్ గా పేరున్న హరీష్ రావు నియోజకవర్గం కూడా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతోనే ఈ సెగ్మెంట్ ను కాంగ్రెస్ పార్టీ సవాల్ గా తీసుకొని ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. ఇందుకోసం నియోజకవర్గ ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాల్సిన అవసరం ఉందని తెలిపారు.గత తొమ్మిదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలు భారీ ఎత్తున జరిగాయని, అవి ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కూడా భారీ అవినీతి, అక్రమాలకు తెర లేబడమే కాకుండా కాంగ్రెస్ నేతలు కార్యకర్తలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని అన్నారు. ప్రస్తుతానికి టిఆర్ఎస్ను లిక్కర్, ఫోన్ టాపింగ్ కేసులు వెంటాడుతున్నాయన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే, టిఆర్ఎస్ కుటుంబం లాభ పడిందని అన్నారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కూతురు శ్రీకృష్ణ జన్మస్థానానికి చేరుతుందని, ఇక ఫోన్ టైపింగ్ కేసులో తీగలాగితే డొంక కదిలిన చందంగా అనేక విషయాలు బయటకు బయటకు రావడం మీడియా కథనాల ద్వారా తెలుస్తోందన్నారు.ఈ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో ఎంత పెద్దవారు ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతానికి పొలం పాట పట్టిన మాజీ సీఎం కేసీఆర్, ఆనాడు కొండగట్టు లో జరిగిన బస్సు ప్రమాద ఘటన స్థలానికి వెళ్లి పరామర్శించిన వారిలో కెసిఆర్ కానీ ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంతమంది ఉన్నారో ? చెప్పాలని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కనీసం ఒక మహిళకు కూడా క్యాబినెట్లో చోటు ఇవ్వలేదన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసీఆర్ కు ఓ బానిస, ఆయనకు ప్రజల్లో గుర్తింపు లేదన్నారు. మళ్లీ ప్రజలను మభ్య పెట్టేందుకు పార్లమెంటు ఎన్నికల్లో ఫామ్ హౌస్ నుంచి కెసిఆర్ బయటకు వచ్చాడని విమర్శించారు. ఇకపోతే బిజేపి అభ్యర్థి రఘునందన్ మాటల మనిషే గాని చేతల మనిషి కాదని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరిగిందన్నారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలుతో. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం వచ్చిందన్నారు. మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బిఆర్ఎస్, బిజేపిలు కైవసం చేసుకునేందుకు డబ్బుల వలవేసి ఓటర్ల ను ప్రలోభాలకు గురి చేస్తున్నాయన్నారు. ఈ మెదక్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని,మెదక్ జిల్లాలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు లకు బుద్దిచెబుతూ ఎంపి స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుని, సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని కాంగ్రెస్ నేతలు నాయకులు కార్యకర్తలు ఎంతో కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఎంపీ అభ్యర్థి నీలం మధు టి ఎస్ ఎల్ ఎల్ సి చైర్మన్ సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి ,పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాటా సుధా, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ నర్సిరెడ్డి,మెదక్ రోహిత్, సిద్దిపేట్ పూజల హరికృష్ణ, డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మండల కాంగ్రెస్, పట్టణ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవయే మాధవ సేవ

జనవాహిని న్యూస్ (ప్రతినిధి) ఏప్రిల్ 03 :- మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలకేంద్రంలో సామాన్య ప్రజానీకానికి తాగునీరు అందించే కార్యక్రమంలో ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహం తీర్చడానీకి డాక్టర్. బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరచలి వేంద్రం(ఫిల్టర్ వాటర్)ఏర్పాటు చేసిన మాజీ యంపిపి శాంతి రంగ్య ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల తహశీల్దార్ తిరుపతయ్య %ా ×% శేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె యం నారాయణ %ూజూ% డైరెక్టర్లు

మమతా ప్రదీప్ రెడ్డి దశరథ్ గౌడ్ మాజీ వైస్ యంపిపి శ్రీమతి రాధ రెడ్డి మాజీ కొ ఆప్షన్ రహీం మాజీ సర్పంచ్ గుర్రం రాజేశ్వర్ మాజీ యం పి టి సి లు అక్బర్,వేణు గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఇ. పవన్ కుమార్ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి టి ఆర్ యస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు యం డి సాబెర్ మాజీ ఉ ప సర్పంచ్ అశోక్. వేంకటయ్య నీళ్ళ ధాత కొండా రెడ్డి అంజి .నాగన్న, నాగిరెడ్డి, జానీమీయ,చరణ్,వేంకటయ్య తదితరులుపాల్గొన్నారు.

మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయడం మే కర్తవ్యం గా పనిచేయండి

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జి లు శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి నివాసంలో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు దామోదర రాజనర్సింహా, కొండా సురేఖ, ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గల ఇంచార్జిలు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహానేత ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ స్థానం మనకు ప్రతిష్టాత్మకమని ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చి గెలిపించాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, బిజెపి పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని ఇదే అదనుగా నాయకత్వమంతా కలిసికట్టుగా పనిచేసి మెదక్ సీటును కాంగ్రెస్ ఖాతాలో వేసుకునే విధంగా కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలుతో ప్రజలలో పార్టీ పట్ల సానుభూతి పెరిగిందని ప్రచారంలో మన పథకాలే ప్రచారస్త్రాలుగా వినియోగించుకొని విజయం సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, పఠాన్ చెరు ,నర్సాపూర్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జిలు కాటా శ్రీనివాస్ గౌడ్,రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,పూజాల హరికృష్ణ, నాయకులు ఆంజనేయులు గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

కాటా ఇంటికి మంత్రి కొండా సురేఖ నీలం మధు గెలుపుకు కృషి చేయాలని సూచన

పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని వెల్లడించిన కాటా శ్రీనివాస్ గౌడ్ ..

టాన్ చెరుపతినిధి శ్రీనివాస్ :- పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి వెళ్లారు.ఈఎంఎం సందర్భంగా కాటా శ్రీనివాస్ తో సమావేశమై వచ్చే పార్లమెంటు ్ర కోసం కృషి చేయాలని సూచించారు.ఎఎన్నికల్లో నీలం మధు గెలు ్ర టాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేఎ ్ర చేశారు. అనంతరం కాటపనిచేయాలని విజ్ఞఎవిధంగా కలిసి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా మెదక్ ్ర కోసంపీ అభ్యర్థి నీలం మధు గెలుపరిధిలో ఎంఎపార్లమెంట్ .శక్తివంచన లేకుండా కృషి చేస్తాననిపొల్లడించారు